UTF
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
A.P.UNITED TEACHERS' FEDERATION
Ph No: **27677242;** Fax No: **27650366; email:aputf2000@yahoo.com**

ప్రచురణార్థం **తేది.04.11.2013**

# ఎయిడెడ్, మున్సిపల్ ఇతర సిబ్బందికి హెల్త్‌కార్డులు ఇవ్వాలి - యుటియఫ్

సంవత్సరాల తరబడి సుదీర్ఘ చర్చల అనంతరం యిప్పటికైనా ఉద్యోగులకు హెల్త్‌కార్డులు ఉత్తర్వులు విడుదల చేయడం పట్ల యుటియఫ్ హర్షం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నవంబరు 1వ తేదీన విడుదల చేసిన ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఇహెచ్ఎస్) ఉత్తర్వులలో ఎయిడెడ్, మున్సిపల్ ఉపాధ్యాయులను, గురుకుల, గిరిజన, సాంఘిక సంక్షేమ ఉపాధ్యాయులు సిబ్బందిని చేర్చక పోవడాన్ని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎ.నర్సిరెడ్డి, ఐ. వెంకటేశ్వర రావు తీవ్రంగా ఖండించారు. గత నాలుగు సంవత్సరాలుగా హెల్త్‌కార్డుల విషయమై సుమారు 25 సమావేశాలు ప్రభుత్వం నిర్వహించింది. ప్రతి సమావేశంలో ఎయిడెడ్, మున్సిపల్, గురుకుల ఉపాధ్యాయులు సిబ్బందికి మరియు గ్రంథాలయ సంస్థలు, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులకు వర్తింపచేయాలని డిమాండు చేస్తూ వచ్చాము. 010 హెడ్ ద్వారా జీతాలు పొందుతున్న మున్సిపల్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు వర్తిస్తాయని ఆర్థిక శాఖమంత్రి హాజరైన ఒక సమావేశంలో మంత్రిగారే చెప్పారు. ప్రభుత్వం విడుదలచేసిన ఉత్తర్వులు 174 రూల్ నం.4లో రాష్ట్రీకరణ (ప్రావిన్సులైజ్డ్) కాబడిన స్థానిక సంస్థల ఉద్యోగులకే వర్తిస్తుందని పేర్కొనడం వలన మున్సిపల్ ఉపాధ్యాయులకు ఈ జిఓ వర్తింపుపై అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. గత నాలుగు సంవత్సరాలుగా ఈ విషయం ప్రస్తావించినప్పుడల్లా 010 హెడ్ ద్వారా జీతాలు పొందుతున్న వారికి మొదటి దశలో, మిగిలిన వారికి రెండవ దశలో వర్తింప చేస్తామని కాలం గడుపుతూ వచ్చారు. అందరి ఆరోగ్యం మా బాధ్యత అని చెప్పిన ప్రభుత్వం ఇంత సుదీర్ఘ కాలం చర్చలు తదుపరి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు చెప్పినదాన్ని వేటినీ పట్టించుకోకపోవడం పట్ల యుటియఫ్ నేతలు తీవ్ర అభ్యంతరం తెలియజేశారు. ఇప్పటికైనా మున్సిపల్ ఉపాధ్యాయుల విషయం స్పష్టం చేయాలని, ఎయిడెడ్, గురుకుల, గిరిజన, సాంఘిక సంక్షేమ ఉపాధ్యాయులు సిబ్బందికి వర్తింప చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కుటుంబ నిర్వచనంలో భార్యాభర్తలు ఉద్యోగులైతే ఒక్కరే ప్రీమియం చెల్లించేటప్పుడు ఇరువురి తల్లిదండ్రులు డిపెండెంట్స్‌గా వర్తించే విషయం మరియు భార్య ఒక్కరే ఉద్యోగి అయితే అత్తమామలకు పథకం వర్తించే విషయం స్పష్టం చేయాలన్నారు.

**(ఎ.నర్సిరెడ్డి)**
అధ్యక్షులు

**(ఐ.వెంకటేశ్వరరావు)**
ప్రధానకార్యదర్శి